**కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు**






# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd



**జనరిక్ మందుల ప్రమోషన్ కై చర్యలు తీసుకోవాలి**






Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 232 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 19 ఆగస్టు 2025



# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

**బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు**

**రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి**

**బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు**

**సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం**





**హైదరాబాద్,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని మిగతా2లో...



# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

**• గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మిగతా2లో...

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**అర్థరాత్రి రథానికి విద్యుత్ షాక్**


**ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి**

**ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**

**5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం**

**ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత**



**హైదరాబాద్,18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు మిగతా2లో...



# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

**- తమకే సపోర్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్**

**న్యూఢిల్లీ, 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మిగతా2లో...

# ఓబులాపురం మైనింగ్ కేసు

**మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు**




# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,18(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' మిగతా2లో...

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ




**న్యూఢిల్లీ,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర గవర్న ర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మిగతా2లో...

# కాంస్య పతకంతో వాగ్దేవి విద్యార్థి యశ్వంత్ దాసరి ఘనత

**• ఐడీఎస్ఎస్‌సి జాతీయ స్థాయి ఎయిర్ పిస్టల్ షూటింగ్ పోటీలలో కాంస్య పతకాన్ని సాధించిన దాసరి యశ్వంత్**

**హనుమకొండ ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ శాఖ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరి మహారాష్ట్ర కొల్లాపూర్ లో జరిగిన ఐడీఎస్ఎస్‌సి జాతీయ స్థాయి ఎయిర్ పిస్టల్ షూటింగ్ పోటీలలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ విషయాన్ని కళాశాల cto ఎన్‌సీసీ అధికారి పవన్ తెలియజేసి, యశ్వంత్‌ను అభినందించారు. విద్యార్థి కృషి, పట్టుదల మరియు క్రీడాస్ఫూర్తి ఫలితంగా ఈ గౌరవాన్ని అందుకున్నాడని ఆయన ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపాల్ ,యాజమాన్యం, అధ్యాపకులు మరియు సహ విద్యార్థులు యశ్వంత్ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.



# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన**

**అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి**



**హైదరాబాద్,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన మిగతా2లో...

PCW తెలుగు దినపత్రిక

మంగళవారం 19 ఆగస్టు 2025

# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్‌ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వాలని కోరారు.వచ్చే నెల 9వ తేదీన ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.ఎన్డీయే కూటమి ఎస్‌వీ రాధాకృష్ణన్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా నేడో రేపో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎన్డీయే భావిస్తోంది. ఈ క్రమంలోనే పోటీ లేకుండా చూసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మాట్లాడారు. వాళ్ల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ కాల్ చేసి మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతానని జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ.. నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్‌ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు

## ● మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# ఇదో చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

**హైదరాబాద్,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహానికి అవసరమైన చేయూతను అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్‌కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, పాల్గొన్నారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘటనలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు


(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

## 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇన్సిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# జనరిక్ మందుల ప్రమోషన్ కై చర్యలు తీసుకోవాలి

**• జనరిక్ మందులు వ్రాయని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి**

**• గ్రీవెన్స్ లో హనుమకొండ కలెక్టర్ కు పిర్యాదు చేసిన తెలంగాణ హాస్పిటల్స్, పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి**



**హనుమకొండ ఆగస్టు18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మందుల వినియోగం, ప్రజా ఆరోగ్యం, డాక్టర్ల పనితీరుపై శ్రద్ధ తీసుకోవడం లేదని, జనరిక్ మందులు వ్రాయడం, ఇతర ప్రజా ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ లను అమలు చేయాలని తెలంగాణ హాస్పిటల్స్ - పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు బి. సతీష్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ సంయుక్తంగా సోమవారం హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఇచ్చిన పిర్యాదులో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2011 లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నంబర్ 54, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2016 లో జారీ చేసిన అతిసాదారణమైన నోటిఫికేషన్ పార్ట్ 3, సెక్షన్ 4 ప్రకారం మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ అయిన ప్రతి డాక్టర్ వారు వ్రాసే మందులను జనరిక్ పేర్లతో మాత్రమే వ్రాయాలని నిబంధన ఉన్నప్పటికీ చాలా మంది డాక్టర్లు వ్రాయడం లేదని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే డాక్టర్లపై, హాస్పిటల్స్ పై వృత్తిపరమైన చెడు ప్రవర్తనకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలతో పాటు, అపరాధ రుసుము వేసి చర్యలు తీసుకునే అధికారం ఉన్నతాధికారులకు ఉందని నిబంధనలు ఉన్నపటికీ అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఎంసిఐ నిబంధనల ప్రకారం వివిధ ప్రజా ఆరోగ్య సమస్యలు, జనరిక్ మందుల వినియోగం కోసం ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, అమలు తీరుపై సమీక్ష జరపడం కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో జిల్లా స్థాయి కమిటీ (డి ఎల్ సి) నియమించాలని సూచనలు ఉన్నపటికీ అలాంటి కమిటీ నియమించలేదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వెంటనే పేరెంట్స్, అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఫార్మసీ కంపెనీలతో కుమ్మక్కైన డాక్టర్ల దోపిడీని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎఫ్ నాయకులు ఐతం నగేష్, న్యాయవాదులు మొగిలయ్య, ఎగ్గడి సుందర్ రామ్ లు పాల్గొన్నారు.

---

# బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను బీసీ ఎస్సీ ఎస్టీలు ఆదర్శంగా తీసుకోవాలి

**• ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్**



**భూపాలపల్లి, ఆగస్టు18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ, జయంతి సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు భూపాలపల్లి జిల్లాలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది ముందుగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి ధర్మసమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ చాకలి మంగలి కుమ్మరి దూదేకుల మాల మాదిగ కమ్మరి సబ్బండ కులాలను కలుపుకొని ఏ విధంగానైతే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కీలాషాపూర్ కేంద్రంగా పోరాటం చేసి గోల్కొండ ఖిల్లా ను అస్తగతం చేసుకొని ఈ సమాజాన్నిపరిపాలించిండోఆవిధంగా మనం పోరాటం చేయాలి బొడ్లే కత్తి పెట్టుకొని ఈ సమాజం కోసం దోపిడిదారుల మీద అగ్రవర్ణాల మీద నిరంకుశపానుల మీద పోరాటం చేసిండు మరి ఓటు అనే కత్తిని మన దగ్గర పెట్టుకొని మనం కూడా పోరాటం చేసి మన రాజ్యాన్ని బహుజన రాజ్యాన్ని సాధించుకో వాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది అంతేకాకుండా ఈ అగ్రవర్ణాల దగ్గర ఈ అగ్రవర్ణాల పార్టీల దగ్గర ఈ అణగారిన వర్గాలు బీసీ ఎస్సీ ఎస్టీలంతా పనిచేసి చిన్న చిన్న పనులు చేపించి మరి ఇదే గొప్ప అని ఫీల్ అయితే కుదరదు ఇక మనకు అధికారమే శరణ్యం వారిని వీరిని బతిలాడు మాకు కులం ఆఫీసు కట్టియమని లేకుంటే మాకు ప్లేస్ ఇయ్యమని లేకుంటే మాకు లోన్లు ఇయ్యమని పింఛన్లు ఇయ్యమని ఇవన్నీ వదిలిపెట్టి అధికార మస్తీ ఇవన్నీ మనమే పంచిపెడతాం. లేకుంటే మనమే పంచుకొని తింటాం. ఎంత జనాబో అంత వాటా ఉంటుంది అని అన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ గారు లక్ష కిలోమీటర్ల రథయాత్ర తీసుకొని అనేక గ్రామాలు మండలాలు జిల్లాలు జరుగుతుందో మరి ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎన్నో అడుగులో అడుగుతూ మనం బీసీ ఎస్సీ ఎస్టీల మందరం ఏకంకావాలని తెలియజేస్తున్నాము కచ్చితంగా బహుజన రాజ్యం రావాలంటే అణగారిన వర్గాలంతా ఏకమైనప్పుడే మన రాజ్యమస్తది అప్పటిదాకా వచ్చేది ఏదన్న ఆపరేటర్ శాశ్వత పరిష్కారం కాదు అని ఆయన అన్నాడుజనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొజ్జపెల్లి మహర్షి బొయిని ప్రసాద్ రేణిగుంట అరవింద్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

---

# పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ ఆగస్టు 18(పిసిడబ్ల్యు న్యూస్):** రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించు కొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవరాత్రి నిర్వహకులు పాటించాల్సి న నిబంధనలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకు లు తప్పనీ సరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని గణేష్ మండపాల నిర్వహకులు ఇందుకోసం ముందుగా ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ప్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టి పరిస్థితు లోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలి గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమిం చాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించి నప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్ళు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్య కరమైన నృత్యాలు ఏర్పాటు, అన్య మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటం పై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదం గా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయి తే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

---

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్

**హన్మకొండ ఆగస్టు 18(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలు పరిష్కరించాల ని కోరుతూ ప్రజలు అందించిన 185 వినతుల ను జిల్లా కలెక్టర్ స్వీకరించా రు. ప్రజలు అందించిన వినతులపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులను వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల కు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి వినతులను పెండింగ్ లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.



---

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తాం

**• గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్**





**పరకాల, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** బహుజన చక్రవర్తి గౌడ ముద్దుబిడ్డ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో కేజీ కేస్ మండల ప్రధాన కార్యదర్శి చిర్ర హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న రాజ్యాధికారం కోసం చేసిన పోరాటాలు ఆయన రచించిన పన్నాగాలు ధైర్య సాహసాలు మనందరిలో ఉండాలని అయన చెప్పిన విధంగా అతను ఆశయాలను కొనసాగిస్తూ ఐక్యంగా ముందుకు వెళ్లి మన యొక్క గౌడ కులంని మరియు బహుజన వర్గాలను ముందుకు తీసుకెళ్లడమే మనం పాపన్న కిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, గౌడ సంఘ నాయకులు బుర్ర రాజమౌళి, చిర్ర సతీష్ , రామ్మూర్తి చిర సాంబయ్య గౌడ్, సంఘం అధ్యక్షుడు తడక రాజయ్య గౌడ్ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు చిర్ర భద్రయ్య గౌడ్ మాజీ సర్పంచ్ చిర్ర రాజయ్య గౌడ్ మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు దొమ్మటి రమేష్ గౌడ్ తండ సాంబయ్య గౌడ్ పిల్లల పెద్ద ఎల్లయ్యగౌడ్ చిర్రా రమేష్ గౌడ్ తడుక కుమార్ స్వామి గౌడ్ దొమ్మటి రాజయ్య గౌడ్ రాపర్తి శ్రీధర్ గౌడ్ బండి రమేష్ గౌడ్ గునిగంటి రమేష్ గౌడ్ గాజర్ల అశోక్ గౌడ్ పోశాల భద్రయ్య గౌడ్ రాపర్తి సంతోష్ గౌడ్ రాపర్తి భద్రయ్య గౌడ్ కాసగాని సాయికుమార్ గౌడ్ తడక సురేష్ గౌడ్ తడక హరీష్ గౌడ్ కడారి సారంగం పాల్గొన్నారు.

---

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 135 వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాజ్ కుమార్ గౌడ్



**హన్మకొండ ఆగస్టు 18(పిసిడబ్ల్యు న్యూస్):** సోమవారం 2వ డివిజన్ వంగపహాడ్ లో, గౌడ సంఘం కార్యాలయంలో బహుజన చక్రవర్తి గోల్కొండ కోట ఏలిన దళిత బహుజన విప్లవ వీరుడు అణగారిన వర్గాలను ఏకం చేసి మొఘల్ గెరిల్లా ఔరంగ జేబుల సైన్యన్నీ ఎదుర్కొని మన ప్రాతం నుండి తరిమి కొట్టిన గొప్ప యోధుడు, శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375 వ జయంతిని పురస్కరించు కొని వంగపహడ్ గౌడ సంఘం వారు పాపన్న మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జూలూరి రాజ్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మేరుగు రాజేష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు జూలూరి కుమారస్వామి గౌడ్ బొమ్మగాని కృష్ణంరాజ్ గౌడ్ హన్మకొండ జిల్లా గౌడ సంఘం యూత్ అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేష్ గౌడ్ మాడురి మహేష్ జె కుమారస్వామి, అశోక్, శరత్, వెంకటస్వామి, ప్రశాంత్, శివాజీ, రమేష్, సాంబయ్య, పితంబర్, బుగ్గయ్య, బుర్రా రమేష్ శ్రీనివాస్, మణి, శ్రీవాస్తవ, తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం: అశోక్ కుమార్ గౌడ్






**ఉప్పల్,ఆగస్టు 18(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కందిగంటి అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గోవా రాజ్ భవన్ లో ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ అశోక్ గజపతిరాజు కు ఉప్పల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న కార్యక్రమాల పై వివరించామని తెలంగాణలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో ఐటీ రంగంలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వం తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది కొండ్రోన్ పల్లి గిరిబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఐటీ రంగానికి ఎంతో ప్రాధాన్యత కల్పించి హైటెక్ సిటీని నిర్మించి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని, ఫ్లై ఓవర్లు నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను, కార్యక్రమాలను ఎప్పటికీ తెలంగాణ ప్రజలు గుర్తుంచుకుంటున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం చేయడానికి యువత ముందుకు రావాలని బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన తెలుగుదేశం పార్టీని ఎవరు మర్చిపోరని సామాన్యుడిని నాయకుడిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు వేణు, డాన్ బిక్షపతి, తిక్క ప్రకాష్, కొట్టాల బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణేష్ నగర్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాస వనభోజనాలు






**గంగాధర,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో జై వాసవి జై జై వాసవి గణేష్ నగర్ ఆర్య వైశ్య అభ్యుదయ సంగమం అద్వర్యములో. శ్రావణమాస వనభోజన ములు .మాత మాణికేశ్వరి దేవాలయ ప్రాంగణంలో అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాసులు. జనరల్ సెక్రటరీ జిల్లా జగదీష్ ట్రెజరర్ బండ అజయ్ రామ్ .. జిల్లా ప్రవీణ్ బోడ్ల శ్రీ కిషన్..గార్ల అద్వర్యంలో...విజవంతముగా జరిగినది.. 400ఆర్య వైశ్యులు కుటుంబం సభ్యులచే హాజరైనారు.గీతా భక్త సమాజం అధ్యక్షుడు బండ సత్తయ్య.వుప్పుల రమేష్ కొలిపాక అంజన్న.బొడ్లశ్రీరాములు దేవిశెట్టి నవీన్ కుమార్ వీరేశం వర్ష జువెలర్స్.కొందూరి వెంకన్న. మహిళా సంఘం అధ్యక్షురాలు యాంసాని భారతి. నాహరణి జిల్లా రజిత బండ పావని పద్మ... చెట్ల పద్మ అల్లంకి శంకర్ పోకల లక్ష్మీనారాయణ.వైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ.పాదకంటి శ్రీనివాసు ఆర్య వైశ్య జిల్లా నాయకులు.పట్టణసంఘం పి ఎస్ టి లు అభ్యుదయ సంగం మల పి ఎస్ టి లు.పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన తుడి లచ్చన్న



**గంగాధర,ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి కి చెందిన శ్రీ తుడి లచ్చన్న ముదిరాజ్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న ని మర్యాద పూర్వకంగా కలిసిన చొప్పదండి బిసి నాయకులు అనంతరం బిసి జె.ఏ సి ఉద్యమానికి సంపూర్ణ మద్ధతు తెలిపారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గారు మాట్లాడతూ చొప్పదండి ప్రజలు అంతా ఏకమై వారి హక్కుల సాధనకై పోరాడుతూ,అదే విధంగా బిసి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ ,బిసి పొలిటికల్ జె.ఏ సి సమన్వయకర్తలు శ్రీ బందారపు నర్సయ్య గౌడ్ , బిసి పొలిటికల్ జె.ఏ సి నాయకులు శ్రీ బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ , శ్రీ కొక్కలకొండ మనోజ్ , ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీ పిట్టల మనోహర్ ,శ్రీ బైరి శ్రీధర్ ,శ్రీ కొల అజయ్ కుమార్ ,శ్రీ బీమ హరీష్ ,శ్రీ అవుదుడ్డి కమలకార్ ,శ్రీ కొల మహీపాల్ ,శ్రీ జె వేణు , శ్రీ రాసురి రవి తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**రామన్నపేట ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని కల్లుగీత గౌడ పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి దుర్గయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి చంద్రశేఖర్ గౌడ్ ఉపాధ్యక్షుడు కునూరు అంజయ్య గౌడ్ సొసైటీ డైరెక్టర్స్ చిత్తలూరు అచ్చయ్య గౌడ్ ఉయ్యాల మల్లయ్య గౌడ్ కుక్కడపు స్వామి గౌడ్ సద్దల సత్తయ్య గౌడ్ కునూరు అశోక్ గౌడ్ కల్లూరి రవికుమార్ గౌడ్ గౌడ సంఘం పెద్దలు కునూరు సత్తయ్య గౌడ్ రవికుమార్ గౌడ్ ముత్తయ్య గౌడ్ ఉడతల శ్రీను కునూరు శేఖర్ గౌడ్ తోలుపునూరు శ్రీనివాస్ గౌడ్ ఆకుల అంజయ్య గౌడ్ సద్దల కృష్ణయ్య గౌడ్ తాళ్ల పెల్లి జితేందర్ గౌడ్ చిత్తలూరు సతీష్ గౌడ్ తాళ్లపల్లి బాలకృష్ణ గౌడ్లు పాల్గొన్నారు మొగలు అరాచకాలను నిజాం రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి గోల్కొండ కిల్లా పై జెండా ఎగరవేసిన ధీరుడు వీరుడు అని కొనియాడారు

# ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి...

- కొత్త పాలకవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు
- శ్రీ ముత్యాల పోచమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా అంతగిరి
- సభ్యులుగా మరో ఆరుగురి ప్రమాణం.



**ఇల్లంతకుంట,ఆగస్టు18 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలం అంతగిరి గ్రామంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ అభివృద్ధే లక్ష్యంగా కొత్త పాలకవర్గం కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం మండలంలోని అంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ నూతన చైర్మన్ గా కోలపురి అంతగిరి, సభ్యులుగా గొట్టపర్తి ముత్యం,చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య, ఎల్కపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డిల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పాలవర్గం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంతో మహిమగల ఈ ఆలయానికి చుట్టుపక్కల మండలాలను భక్తులు ఇక్కడి వస్తుంటారని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురికాకుండా వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆలయం ఇప్పటికే అభివృద్ధి చెందాల్సి ఉండేదని, అయితే ఈ ప్రాంతం ముంపునకు గురికావడం, ఆలయానికి కమిటీ లేకపోవడం వంటి కారణాలతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి ఎవరేమీ చేయకున్నా ప్రభుత్వం మాత్రం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యులంతా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి, వసతుల కల్పనకు అవసరమైన నిధుల సమీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిని కలిసి నివేదిస్తామని, జిల్లాస్థాయిలో కలెక్టర్ సహాయాన్ని కోరతామని ఆయన పేర్కొన్నారు. ఆలయ చైర్మన్,సభ్యులు భక్తులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి తోడ్పడతారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిలషిస్తూ నూతన పాలకవర్గానికి ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. **పూర్ణకుంభంతో స్వాగతం:** ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతీరావు, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, జువ్వాడి మన్మోహన్, ఆనంద్ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, తీగల పుష్పలత, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## 22న వేతనాల పెంపుదలకై ఛలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి...

- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపు.



**సింగరేణి,ఆగస్టు18(పీసీడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఓసీపీ వన్ ఎస్ మరియు డి, బేస్ వర్క్ షాప్ సెక్షన్ లలో జేఏసీ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్ జేఏసీ నాయకులు టి యు సి ఐ, పెద్దపల్లి ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాజేందర్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ లు హాజరై మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పట్టించుకోలేదు విస్మరించాయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నాయి అని జేఏసీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గత బిఆర్ ఎస్ ప్రభుత్వంను సింగరేణి యాజమాన్యం ను విమర్శించారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని 22జీవో ను గెజిట్ చేసి అమలు చెయ్యాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేసారు ఈ నెల 22 వ తేదీన జరిగే ప్రజా భవన్ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...




**మానకొండూర్,ఆగస్టు18(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు మండల కేంద్రంలో సోమవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఊరు కొడితే ఏమి ఫలం,పల్లె కొడితే ఏమి ఫలం కొడితే గోల్కొండ నే కొట్టాలని 17వ శతాబ్దంలోని దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. వారిలోని పోరాటపటిమని అనుసరించి రాజ్యాధికారం దిశగా గౌడ సోదరులు పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరంచర్ల బూత్కూర్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌడ నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాములు గౌడ్ ఏరూకొండ లక్ష్మయ్య గౌడ్,ఎరుకల శ్రీనివాస్ గౌడ్,అరుకాల శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్,కత్తి తిరుపతి గౌడ్,దూలం తిరుపతి గౌడ్, కత్తి ప్రేమ్ గౌడ్,కత్తి నీలేష్ గౌడ్, దరిపెల్లి సంపత్, వాసన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెత్తందారి వ్యవస్థను ఎదిరించిన గొప్ప మహనీయుడు.. సర్దార్ సర్వాయి పాపన్న

- గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్.



**చిట్యాల, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ విచ్చేసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థను ఎదురు నిలబడి ఎదిరించిన ధైర్య శాలి బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసి రాజ్యాధికారం దిశగా ఏర్పాడాలని ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు గౌడ కులస్తులు కూడా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆయన అన్నారు. గౌడ సంఘం ఉపాధ్యక్షులు. పెరుమాళ్ళ రాజు. బుర్ర సదయ్య గౌడ్. బుర్ర శీనుగౌడ్. గొల్లపల్లి సాంబయ్య. గుర్రపు రాజు. పెరుమళ్ళ రవీందర్ బుర్ర రమేష్.అందాల పెల్లి శీను.బుర్ర రాజేందర్. బుర్ర సురేష్. బుర్ర మల్లేష్ ఉయ్యాల రమేష్ వల్లాల ప్రవీణ్. బుర్ర వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న ఆశయాలతో బహుజనుల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం ఒక్కటే కావాలి...

- పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్.





**కరీంనగర్ రూరల్,ఆగస్టు (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మండల కేంద్రంలోని నగునూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డితో కలిసి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల క్రితమే బహుజనుల రాజ్యాధికారం కోసం మొగల్ సామ్రాజ్యాధి నేత ఔరంగజేబును ఎదిరించి దక్షిణ ఛత్రపతిగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న 20 కోటలని ను నిర్మించి గోల్కొండ ఖిల్లా మీద బహుజనుల చత్రపతి రాజుగా తెలంగాణ సామ్రాజ్యాన్ని ఏలినటువంటి వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న. కానీ చరిత్ర వక్రీకరిస్తూ సర్దార్ సర్వాయి పాపన్నకు రావలసిన పేరు రాకపోగా కాళ్ల గర్భంలో కలిసిపోవడానికి కొంతమంది చరిత్రకారులు అయ్యారు. కానీ జగమెరిగిన సత్యం ఏంటంటే సర్దార్ సర్వాయి పాపన్న యొక్క ఆశయాలు ఇప్పటికీ బహుజనులను మేల్కొల్పుతూనే ఉన్నాయి సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని బహుజనులందరూ కూడా ఏకమై రాజ్యాధికారం దిశగా సాగాలని కోరారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ ఎంపీటీసీ కాంటెస్టెడ్ కాండేట్ బండిపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్.

## పేద విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్న చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా" మేడిపల్లి సత్యంకి ధన్యవాద తీర్మానం



**గంగాధర, ఆగస్ట్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర లోని వివేకానంద విద్యార్థి దోమకొండ సిద్ది వర్ధన్ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో సీటు సాధించిన సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా" మేడిపల్లి సత్యంగారు ఆర్థిక సాయం చేశారు అంతేకాకుండా పదవ తరగతి పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎందరో విద్యార్థులకు ఆర్థిక సాయం చేసినందుకు గాను పాఠశాలలో ధన్యవాద తీర్మానం ఏర్పాటు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో ఉన్నత విద్యావంతులు డా"మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేగా గెలవడం నియోజకవర్గం ప్రజలందరి అదృష్టం. పేద విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టడం,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయలు చేయడం, విద్యార్థులకు అండగా ఉండటం గొప్ప పరిణామం అని కొనియాడారు.ఉన్నత విద్యావంతులు ప్రజాప్రతినిధులు అయినప్పుడే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని,పేద కుటుంబాల నుంచి ఉన్నత విద్యావంతులు బయటికి వస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ దుస్తుల పంపిణీ

- అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చల్ల రాధిక
- ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భదావత్ వెంకన్న



**సీరోల్ ఆగస్టు 18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం చింతపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చల్ల రాధిక,ప్రధానోపాధ్యాయులు భాదవత్ వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత యూనిఫామ్ దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. టైలరింగ్ నాయిని సంధ్య రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, ఇతర అమీన్పూర్ కౌన్సిలర్లు, పురపాలక పెద్దలు, ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వరాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**రామడుగు, ఆగస్టు 18(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్రావుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కత్తి మధు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడు అయినా ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోరామడుగు మండల గౌడ సంఘం అధ్యక్షులు..కత్తి మధు వెంకట్రావుపల్లి గౌడ సంఘం అధ్యక్షులు దైవాల మల్లేశం గౌడ సంఘం సభ్యులు. ఏపూరి వీరాగౌడ్.దైవాల సత్యం.బత్తిని తిరుపతి.దైవాల చిన్న మల్లేశం.బత్తిని చంద్రయ్య.ప్రభాకర్.వెంకటేష్.దైవాల సాయి.నేరెళ్ల తిరుపతి.ఉయ్యాల శ్రీనివాస్.బత్తిని తిరుపతిపల్లెర్ల మల్లేశం.కిరణ్.గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## నూతన ఎస్సై హనుమంత్‌నీ ఘనంగా సన్మానించిన జిన్నారం యువజన సంఘాల నాయకులు

- శాంతి భద్రతల పరిరక్షణలో యువజన సంఘాల ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తాం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన హనుమంత్ నీ జిన్నారం గ్రామ యువజన సంఘాల నాయకులు దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్,గొర్ల శ్రీనివాస్ యాదవ్ పటాన్చెరు తాలూకా కన్వీనర్ యువజన సంఘాల సమితి,బహుజన ఉద్యమ నాయకుడు పుట్టి భాస్కర్, చైతన్య యువజన సంఘం నాయకులు ముని నర్సింలు,పొట్టి భాస్కర్,యువజన నాయకుడు ఎనగండ్ల నరేందర్, ప్రముఖ జానపద కళాకారుడు ఏర్పుల వినేష్,సుధా రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిన్నారం గ్రామ యువజన నాయకులు మాట్లాడుతూ జిన్నారం మండలంలో ప్రజాశాంతిని నెలకొల్పుటకు పోలీసు శాఖ నుండి తీసుకునే చర్యల దృశ్య,ప్రజారక్షణ కొరకు తలపెట్టి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలకు యువజన సంఘాలు మద్దతు తెలుపుతామన్నారు, అనంతరం నూతన ఎస్సై హనుమంతు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో స్థానిక యువజన నాయకులు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చట్టాల పైన అవగాహన పెంపొందించుకొని నేర రహిత సమాజాన్ని నిర్మించుటకు కంకణ బదులు కావాలని పోలీసులకు సహకరించాలని కోరడం జరిగింది.

## ఆగష్టు 24న వికలాంగుల వాయిస్ 11వ తేదీన వార్షికోత్సవం

- వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ,చట్టాలు,సంక్షేమ పథకాలపై వికలాంగులను చైతన్యం చేస్తున్న వికలాంగుల వాయిస్ మాస పత్రిక 11 వ వార్షికోత్సవం ఆగష్టు 24 నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య తెలిపారు. ఈ రోజు చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో వార్షికోత్సవం పోస్టర్ను రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి శశికలలతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015లో వికలాంగుల వాయిస్ మాస పత్రికను ప్రారంభించమని అన్నారు.గత 11 ఏండ్లుగా వికలాంగులలో సామాజిక, ఆర్థిక,రాజకీయ చైతన్యం తీసుకురావడానికి పత్రిక కృషి చేస్తుందని అన్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే వికలాంగుల కోసం వెలువడుతున్న ఏకైకమాస పత్రిక అని అన్నారు. ప్రభుత్వం పథకాలు, చట్టాలు, జీవోలు వికలాంగులకు అందించేందుకు పత్రిక దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పోరాటాలే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వికలాంగుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలను వికలాంగులకు చేరవేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.పత్రిక వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎన్ పి డి ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం ఆడివయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

- గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాన్ని చాటిన ధీరుడు పాపన్న నీలం మధు ముదిరాజ్..





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు. జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలి

- చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమ దోపిడి.
- శ్రమ దోపిడికి పాల్పడుతున్న పరిశ్రమ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి
- కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలి
- సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల స్థితిగతులపై సిఐటియు సర్వేలు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించకుండా కార్మికుల సముదోపిడికి పాల్పడుతున్న పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో గల కార్మికులు స్థితిగతులపై వివిధ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కార్మికులకు ఉన్న హక్కులు సౌకర్యాలను రద్దు చేస్తూ వారిని కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టబద్ధమైన సౌకర్యాలు ఎక్కడ కూడా సరిగా అమలు కావడం లేదని అన్నారు కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ గ్రాట్యుటీ వేతనంతో కూడిన సెలవులు ఏ పరిశ్రమలోనూ సరిగా అమలు కావడం లేదని అన్నారు. సేఫ్టీ భద్రత, యూనిఫామ్ షూ గుర్తింపు కార్డులు పే స్లిప్పులు ట్రాన్స్పోర్ట్ క్యాంటీన్ వంటి సౌకర్యాలు అమలు కావడం లేదని అన్నారు. పది నుంచి పదిహేను సంవత్సరాలు కాంట్రాక్ట్ కార్మికులు గాని పనిచేస్తున్నారు తప్ప పర్మినెంట్ చేయడం లేదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను నేరుగా ఉత్పత్తిలో, యంత్రాలపైన వినియోగిస్తూ యాజమాన్యాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు వస్తున్న జీతాలకు ఏమాత్రం సరిపోక కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ 26వేల పెంచాలని 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కులు సాధించుకునేందుకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు వెంకటేశం చంద్రయ్య శ్రీనివాస్ ప్రభు నౌ కాన్ జన తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు సింగిల్ విండో చైర్మన్లు గుడ్ బై...

- ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక..
- కండువాలు కప్పిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...







**హైదరాబాద్,ఆగస్టు18(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బీటలు వారాయి. ఆ పార్టీకి చెందిన నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ మండలా నుంచి మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, తాజాగా ఆ పార్టీకి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వారంతా సోమవారం హైదరాబాద్ లో టిపిసిసి అధ్యక్షులు , ఎం ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఇల్లంతకుంట మండలం గాలిపల్లి సింగిల్ విండో చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి, శంకరపట్నం మండలం తాడికల్ సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి, మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ అనభేరి రాధాకిషన్ రావు, మానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, దేవంపల్లి సింగిల్ విండో చైర్మన్ కసిరెడ్డి లలిత-ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ములకనూరు విశాల సహకార పరపతి సంఘం తర్వాత రెండో అతిపెద్దగా గుర్తింపు పొందిన గట్టుదుద్దెనపల్లి సంఘ చైర్మన్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉండటం విశేషం. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు అందిస్తున్న ప్రజాపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, రైతుపక్షంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు నచ్చడంతోనే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టుగా సదరు విండో చైర్మన్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు అవసరమైన యూరియా అందించడంలో విఫమైనట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆందోళనలు చేయిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో చైర్మన్లే ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా గ్రంధాలయం చైర్మన్ సత్తు మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నుస్తులాపూర్ సొసైటీ అధ్యక్షులు గుజ్జుల రవీందర్ రెడ్డి, డైరెక్టర్ అలువాల కోటి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడు

- సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి
- ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యు కె.అనిల్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375వ జయంతి వేడుకలు అధికారికంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యు కె.అనిల్ కుమార్ తో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని సామాన్య కుటుంబంలో పుట్టి, అతి గొప్ప స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు శక్తి అని నిరూపించారని అన్నారు. నిజాం పాలన పై తిరుగుబాటు చేసి వారి ఆగడాల కు అడ్డుకట్ట వేసేందుకు యుద్ధం చేసి గుణపాఠం చెప్పారన్నారు. ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం అన్నారు. ఆయన పోరాటం భావి తరాలకు స్ఫూర్తి గా నిలుస్తుందన్నారు.



అందుకే సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదన్నారు. గౌడ కులస్తులు వృత్తిని ప్రేమిస్తూ పిల్లలను బాగా చదివించుకోవాలని, మీరు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడితేనే రాష్ట్రం దేశం బాగుపడుతుందని గౌడలకు అభినందనలు! శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి.సంక్షేమ అధికారి నరసింహాస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీరోల్ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఏకగ్రీవం

- ముఖ్య అతిధులుగా మహబూబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు
- ఉపాధ్యక్షులు ఓబిలి శెట్టి శ్రీనివాసరావు
- మండల అధ్యక్షులుగా ప్రతాపని పుల్లయ్య



**మహబూబాద్ జిల్లా సీరోల్ ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కళ్యాణ మండపంలో ఆదివారం రోజున జరిగిన ఆర్యవైశ్య మండల రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మహబూబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు ఓబిల్లి శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీరోల్ మండల ఆర్యవైశ్య ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా తాళ్ల సంకీస గ్రామానికి చెందిన ప్రతాపని పుల్లయ్య, కొత్తూరు సీ. గ్రామానికి చెందిన ప్రధాన కార్యదర్శి గా కొండ్లె శ్రీనివాస్, గౌరవ సలహాదారులు అరవపల్లి రంగయ్య, తల్లాడ మోహన్ రావు, ఉపాధ్యక్షులు వేమిశెట్టి రంగయ్య, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, కాశీపతి, ఆకుల విజయ్ కుమార్, కోశాధికారిగా గరి పెల్లి కోటయ్య, కార్యవర్గ సభ్యులు గరిపెల్లి శ్రీనివాస్ దారం అంబరీష తల్లాడ శ్రీనివాస్ ప్రొద్దుటూరు సత్యనారాయణ, వేమిశెట్టి నరసయ్య కొత్త శ్రీనివాస్ కొండ్లె సీతారాములు వేమిశెట్టి వెంకన్న చల్ల శ్రీ కుమార్ చల్ల శ్రీకాంత్,ఆర్యవైశ్య సీరోల్ మండల మీడియా ఇంచార్జి చల్ల వేణు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రతాపని పుల్లయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఆర్యవైశ్య సభ్యులందరికీ, జిల్లా కమిటీ వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటును అందించాలి

- జాతీయ కన్స్యూమర్ రైట్స్ ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ పాదిల రాజలింగేశ్వరరావు
- శ్రీకృష్ణ మందిరానికి 25వేల మైక్ సెట్, యాంప్లిఫైర్ బహుకరణ
- పాదిల రాజలింగేశ్వరావును సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



ఖమ్మం, ఆగస్టు 18 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి): ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటును అందించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని జాతీయ కన్స్యూమర్ రైట్స్ ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ పాదిల రాజలింగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ సర్కిల్ నందు గల టేకులపల్లి శ్రీభక్త ఆంజనేయస్వామి ప్రాంగణం నందు గల శ్రీకృష్ణ మందిరానికి పాదిల రాజలింగేశ్వరరావు - కల్పన వారి తల్లిదండ్రులు పాదిల బిక్షమయ్య-సుభద్రల జ్ఞాపకార్థం రూ. 25వేల విలువ చేసే ఔజా మైక్ సెట్, ఆంప్లిఫైర్ ను దేవాలయంకు సోమవారం బహుకరించడం జరిగినది. ఈ సందర్భంగా పాదిల రాజలింగేశ్వరరావు మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని, స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాజలింగేశ్వరరావును ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకదాని శ్రీహరి, పాదిల చిన్న పాపారావు, కుర్రి వెంకటస్వామి, పాదిల కన్నయ్య, తంగేళ్ల ఉపేందర్, చిలకల శివ, ఏరదేశి శ్రీను, గోరింకల కృష్ణ, వాకదాని శ్రీనివాసరావు, టేకులపల్లి గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం మరికొన్ని అవకాశాలు కల్పించాలి



**ఖమ్మం, ఆగస్టు 18 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** వీరనారి మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖానాపురం ఆఫీసు నందు సిహెచ్ సత్యవతి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి అలాగే మహిళలకు రిజర్వేషన్ కోట పెంచాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళల కొరకు మరికొన్ని ప్రభుత్వ పథకాలు అలాగే మహిళల రక్షణకై కొత్త చట్టాలు అమలులోకి తీసుకురావాలి కోరారు . మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ పథకాలతో పాటు విద్యా , వైద్యం , ఉపాధి అవకాశాల లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి . ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రభుత్వం ప్రకటించింది అందులో కూడా మహిళలకు 12 శాతం రిజర్వేషన్ రాజకీయాల్లో పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలి అని అన్నారు . సమాజంలో ఇంట , బయట మహిళ చాలా శక్తివంతంగా పనిచేస్తూ ఆర్థికంగా కుటుంబాల్లో వచ్చే కష్టనష్టాలను ఎదుర్కొంటూ రోజుకు 24 గంటలు పని చేసే మహిళలు కూడా ఉన్నారు . వారిని ఎంతగానో మనం గౌరవించాల్సిన అవసరం ఉంది . అలాగే ఎవరో ఒకరిద్దరు మహిళలు చేసిన తప్పులని అందరి మహిళల మీద వేయకూడదు అని అన్నాడు . అన్ని రంగాల్లో మహిళలు ముందుండేలా ఉపాధి అవకాశాల్లో కూడా ఎక్కువగా అర్హులైన మహిళలకు ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధి అవకాశాల్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఖమ్మం జిల్లాలో నిలువ నీడలేని నిరుపేదల మహిళలు 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు వారికి ఇందిరమ్మ ఇండ్లు అవకాశాన్ని కల్పించాలని ఎంక్వైరీ చేసి అర్హులైన వారికి ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకురాలు భూక్యమణి , వరద లలిత , కటకం లక్ష్మి , కామనాథ అనంత లక్ష్మి , తిప్పర్తి రమ్య , ఇనపనూరి నాగలక్ష్మి , మండల భవాని తదితరులు పాల్గొన్నారు .

## సెప్టెంబర్ 1న పిఆర్‌టీయు మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించిన ఎంఈఓ బుధారపు శ్రీనివాస్




**పెద్దవంగర ఆగస్టు18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో జరిగిన పీఆర్టీయూ రాష్ట్ర శాఖ చేపట్టనున్న ధర్నా పోస్టర్ నీ స్థానిక ఎం ఈ ఓ బుధార శ్రీనివాస్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ శాఖచే సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇందిరాపార్క్ వద్ద పాత పెన్షన్ సాధన కొరకు తలపెట్టిన మహా ధర్నా పోస్టులను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని తొలగించి షేర్ మార్కెట్ ఆధారిత భద్రత లేని కంట్రిబూటి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది దీనికి వ్యతిరేకంగా పి ఆర్ టి యు గతంలో వివిధ సందర్భాల్లో నిరసనలు చేపట్టింది దానికి అనుగుణంగా 1/09/ 2025 రోజున ఇందిరా పార్క్ వద్ద ఒకరోజు ధర్నాకు పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్. ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్.జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల బాధ్యులు బాలరాజు.విద్యాసాగర్. నరసింహారావు. సింహాద్రి.జాటోత్ రమేష్.తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

- తెలియజేసిన టిపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**నెక్కొండ ఆగస్టు18(పి.సి.డబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదినం సందర్భంగా హన్మకొండ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి గారు నెక్కొండ మార్కెట్ చైర్మన్,రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,లావుడియా తిరుమల్ చౌహన్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## చొల్లేరు వెళ్లే రోడ్డులో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌కి వినతిపత్రం



**యాదాద్రి ఆగస్టు18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** యాదాద్రి యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో కురిసినటువంటి వర్షాలకు రైతులు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని చొల్లేరు గ్రామానికి వెళ్లే రోడ్డులో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ వెంటనే స్పందించి బ్రిడ్జికి అయ్యే ఖర్చుల గురించి ఎమ్మెల్యేతో మరియు ఆర్.బీ డిపార్ట్మెంట్ వారితో డిస్కషన్ చేసి గ్రామస్తులకు శాశ్వత పరిష్కారం అయ్యేలా నిధులు చేకూరుస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**చిత్ర పటానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



యాదాద్రి ఆగస్టు18(పి.సి.డబ్ల్యూ న్యూస్): బిఆర్ఎస్ భవన్లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి నివాళ్లుఅర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

# ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి,**

**ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాద్ జిల్లా, ఆగస్టు 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు,అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి

**● ఆన్లైన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరపాలి ● రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ● మండల స్థాయిలో టాస్కోఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ స్ దుకాణాలను తనిఖీ చేయాలి ● భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, యూరియా అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే జరపాలని, భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ సూచించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కనుగుణంగా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలన్నారు.యూరియాను అధిక ధరలకు అసలు విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన సూచించారు,సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు, అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్దని తెలిపారు, కొంతమంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మండల స్థాయిలో టాస్కోఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ స్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు, ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు, సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యూరియా అమ్మకాలు చేయాలన్నారు, భారీ వర్షాల కారణంగా వరదలు పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని నిత్యం నివేదికలు సమర్పించాలని వంతెనలు, ట్యాంకులు, లో లెవె ల్ కాజ్వేలు, నిత్యం గమనిస్తూ ఉండి ప్రజలకు వరదల వలన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు.పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పలు సూచనలు చేశారు.సంబంధిత అధికారులు, అన్ని మండలాల నుండి ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు.

# యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**● రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ● రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం ● రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి ● పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు ● యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**

**హన్మకొండ ఆగస్టు 18(పిసిడబ్ల్యు న్యూస్):** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచి వాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావులతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించి న యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్య క్రమాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నార ని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందు బాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత





కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్య వేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందు బాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థ వంతంగా శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియ జేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగి స్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహిం చాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# రామప్ప, లక్నవరం పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

**● టూరిజం హబ్‌గా ములుగు జిల్లా ● ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి ● పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి సిఎం ప్రత్యేక చొరవ: పంచాయితీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**హన్మకొండ ఆగస్టు 18(పిసిడబ్ల్యు న్యూస్):** రామప్ప, లక్నవరం పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రం లోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలో రూ.37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ కు ఫౌండేషన్ స్టోన్ ను మంత్రి సీతక్క, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ములుగు నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, లక్నవరం, మేడారం సమ్మక్క సారలమ్మ, బోగత జల పాతం బ్లాక్ బెర్రీ దట్టమైన అటవీ ప్రాంతాలలో పర్యాటకుల ను ఆకర్షించే విధంగా ఇప్పటికే పలు రకాల పనులను పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను త్వరత గతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి సమీపంలో చేతి వృత్తుల వారు వారి వృత్తి పనులను చేసుకొని అమ్మకానికి వీలుగా రూ.37 కోట్ల రూపాయలతో పర్యాటక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో పాటు హ్యాపీ థియేటర్ ను ఏర్పాటు చేయడం




జరుగుతుందని అన్నారు. రామప్పలో రూ.13 కోట్ల రూపాయలతో ఐర్లాండ్ పనులను చేపట్టడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులు చేపట్టడమే కాకుండా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు. వచ్చే జనవరి నెలలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం ప్రాంతంలో భక్తుల సౌకర్యం కోసం శ్వాశత పనులు చేపట్టడానికి ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. మేడారం జాతర లోని జంపన్న వాగుపై భక్తులకు అనుకూలంగా రూ.5 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని అభివృద్ధిలో పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ..మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రం నుండి నిధులు తీసుకురావడమే కాకుండా కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ములుగు జిల్లాలో పూర్తి స్థాయిలో పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేయసితో సీక్రెట్‌గా ఎంగేజ్‌మెంట్ చేసుకున్న సింగర్ రాహుల్ సిప్లిగంజ్

బిగ్ బాస్ సీజన్ 3 విన్నర్, ఆర్‌ఆర్‌ఆర్‌లోని 'నాటు నాటు' పాటతో ఆస్కార్ విజేతగా నిలిచిన రాహుల్ సిప్లిగంజ్ తన ప్రేయసి హరిణి రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్ తాలూకు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నిన్న వీరి ఎంగేజ్‌మెంట్ హైదరాబాద్‌లో కొంతమంది అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు సమాచారం. అయితే, రాహుల్ సిప్లిగంజ్ ప్రతి చిన్న విషయాన్ని కూడా అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటాడు. కానీ, తన జీవితంలో ఇంత ముఖ్యమైన వేడుకను మాత్రం చాలా సీక్రెట్‌గానే ఉంచడం హాట్ టాపిక్‌గా మారింది. రాహుల్ కానీ, అతని కుటుంబ సభ్యులెవరూ కూడా ఈ ఎంగేజ్‌మెంట్ ఫొటోలను అధికారికంగా విడుదల చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం బాగా వైరల్‌గా మారాయి. దీంతో పలువురు అభిమానులు, నెటిజన్లు రాహుల్ సిప్లిగంజ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.కాగా, రాహుల్‌కు కాబోయే అర్ధాంగి హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. నిశ్చితార్థం సందర్భంగా రాహుల్– హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. మొత్తానికి ఈ జంట చూడముచ్చటగా ఉందంటూ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అలాగే తన పెళ్లిపై రాహుల్ అధికారిక ప్రకటన కోసం కూడా ఆయన ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉంటే... నాటు నాటు పాటతో ఆస్కార్ అవార్డ్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్‌కి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల చెక్‌ని అందించిన విషయం తెలిసిందే.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది.అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు.టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈ సినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో సమాంతరంగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రావు బహదూర్ టీజర్.. 'మహా' అద్భుతం..!

ఏదైనా సినిమా మీద ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసేదే టీజర్. ఫస్ట్ లుక్ టీజర్ తోనే ఆడియన్స్ ని ఎగ్జైట్ అయ్యేలా చేస్తే సినిమా కోసం వాళ్లే ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసేలా వెయిట్ చేస్తారు. ఐతే కమర్షియల్ సినిమాల్లో ఈ లెక్కలు ఎలా ఉన్నా ఒక ఎక్స్ పెరిమెంట్ సినిమాకు మాత్రం టీజరే మ్యాజిక్ చేస్తుంది. అలా ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేలా వచ్చిన టీజర్ రావు బహదూర్. వెంకటేష్ మహా డైరెక్షన్ లో సత్యదేవ్ నటిస్తున్న ఈ సినిమా టీజర్ రిలీజైంది. ఈ టీజర్ చూస్తేనే ఎప్పుడెప్పుడు సినిమా చూసేద్దామా అన్నంత ఎగ్జైట్మెంట్ కలిగింది. ఇంతకీ టీజర్ విషయానికి వస్తే ఒక పెద్ద బంగ్లా.. అందులో ఒక వింత మనిషి.. అనుమానం పెనుభూతం అంటూ అతను ఒక కథ చెబుతుంటాడు. ఆ విజువల్స్, ఆ టేకింగ్, ఆ అప్పియరెన్స్ అంతా ఒక కొత్త క్రియేషన్ లా అనిపిస్తుంది. కేరాఫ్ కంచెరపాలెం నుంచి వెంకటేష్ మహా మీద అంచనాలు పెరిగాయి. నెక్స్ట్ ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా కూడా ఇంప్రెస్ చేసింది. ఇప్పుడు ఆ డైరెక్టర్ మహా అద్భుతంగా చేస్తున్న సినిమా రావు బహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ డిఫరెంట్ క్యారెక్టరైజేషన్ కూడా తన వర్సటాలిటీ చూపించేలా ఉంది.వెంకటేష్ మహా ఉగ్రరూపస్య.. రావు బహదూర్ సినిమాను %+వీదీ% ప్రొడక్షన్స్ బ్యానర్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు సమర్పిస్తున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్, %బాయా% మూవీస్ లో చింతా గోపాలకృష్ణా రెడ్డి, అనురాగ్ రెడ్డ్య, శరత్ చంద్ర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో సత్యదేవ్ కి జతగా దీప థామస్ నటిస్తుంది. మరి టీజర్ తో ఇంప్రెస్ చేసిన ఈ సినిమా వెండితెర మీద ఎలాంటి అద్భుతాలు చేస్తుందో చూడాలి. సత్యదేవ్ తో వెంకటేష్ మహా ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చేశాడు. ఆ సినిమా తర్వాత మళ్లీ వెంకటేష్ మహా రావు బహదూర్ చేస్తున్నాడు. ఈమధ్యనే కింగ్ డం సినిమాలో శివ రోల్ లో తన నటనతో మెప్పించాడు సత్యదేవ్. మంచి టాలెంట్ ఉన్న ఈ నటుడికి ఒక మంచి సినిమా పడితే బాగుంటుంది అనుకుంటున్న టైం లో రావు బహదూర్ టీజర్ షాక్ ఇచ్చింది.



## అడ్డాల శ్రీకాంత్ తో.. అబ్బవరం కిరణ్..!



టాలీవుడ్ యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం నూతన ఉత్సాహంతో సినిమాలు చేస్తున్నాడు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన కిరణ్ అబ్బవరం తన సత్తా చాటుతున్నాడు. అఫ్కోర్స్ కెరీర్ లో ఎత్తు పల్లాలు కామనే కానీ హీరోగా ఒక ఐడెంటిటీ సంపాదించడంలో సక్సెస్ అయ్యాడు. క ముందు వరకు కిరణ్ పని అయిపోయింది అనుకున్న వారికి క తో షాక్ ఇచ్చాడు. నెక్స్ట్ దిల్ రూబా టార్గెట్ మిస్ అయినా మళ్లీ కె ర్యాంప్ తో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ కూడా ఇంప్రెస్ చేసింది.

ఇదిలాఉంటే కిరణ్ అబ్బవరం ఒక క్రేజీ కాంబినేషన్ ని సెట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. నెక్స్ట్ అతను ఒక పాపులర్ డైరెక్టర్ తో సినిమా చేస్తున్నాడట. అతను ఎవరో కాదు శ్రీకాంత్ అడ్డాల. కొత్త బంగారు లోకం సినిమాతో తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ కొట్టాడు శ్రీకాంత్ అడ్డాల. అతను లాస్ట్ ఇయర్ పెదకాపు అంటూ ఒక అటెంప్ట్ చేశాడు. కానీ ఆ సినిమా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు.పెదకాపు సక్సెస్ అయ్యుంటే సీన్ వేరేలా ఉండేది కానీ అది ఫ్లాప్ అవ్వడంతో డైలమాలో పడ్డాడు శ్రీకాంత్ అడ్డాల. ఐతే రీసెంట్ గా అతను కిరణ్ అబ్బవరంకు ఒక స్టోరీ చెప్పాడట. ఆ కథ కిరణ్ కి నచ్చడంతో ప్రాజెక్ట్ కి ఓకే చెప్పారట. ఈ సినిమాలో రానా కూడా ఇన్వాల్వ్ అవుతున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాను రానా కో ప్రొడ్యూస్ చేస్తున్నారని టాక్. సో శ్రీకాంత్ అడ్డాల తో కిరణ్ అబ్బవరం సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని చెప్పొచ్చు.

## ఒకే ఈవెంట్‌లో మెరిసిన విజయ్–రష్మిక..

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన వార్షిక 'ఇండియా డే పరేడ్' ఘనంగా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి ఏటా ఈ పరేడ్‌ను నిర్వహిస్తోంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన 'ఇండియా డే పరేడ్'ను ఈసారి కూడా అంతే ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొన్ని రోజులుగా ఈ జంట రిలేషన్‌లో ఉందంటూ పుకార్లు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ్–రష్మిక తాలూకు న్యూయార్క్ పరేడ్ ఫొటోలు, వీడియోలు ఇప్పుడు మరోసారి నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక, ఈ జంట 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో కలిసి నటించిన విషయం తెలిసిందే. అయితే, త్వరలోనే రష్మిక, విజయ్ హీరోహీరోయిన్లుగా మరో మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు రాహుల్ సంకృత్యాయన్ దర్శకత్వంలో మరోసారి ఈ జంట అభిమానులకు కనువిందు చేయనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది.



## హే భగవాన్ గ్లింప్స్.. నవ్వించడానికి

ముందు షార్ట్ ఫిలింస్ లో ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చిన సుహాస్ ఈమధ్య లీడ్ రోల్ సినిమాలు చేస్తూ సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్నాడు. లో బడ్జెట్ సినిమాలే అయినా మంచి కంటెంట్ తో వస్తున్న సుహాస్ సినిమాలు మంచి సక్సెస్ అందుకుంటున్నాయి. అఫ్కోర్స్ ఫ్లాపులు కూడా ఉన్నాయి. కానీ వాటిని సుహాస్ బ్యాలెన్స్ చేస్తున్న తీరు బాగుంది. ఈమధ్యనే ఓ భామ అయ్యో రామ సినిమాతో వచ్చిన సుహాస్ లేటెస్ట్ గా హే భగవాన్ అంటూ వస్తున్నాడు. సుహాస్ అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్.. హే భగవాన్ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాను త్రిషూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్ లో బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీని గోపీ అచర డైరెక్ట్ చేస్తున్నారు. సుహాస్ తో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ లో నటించిన సుహాని నాగరం ఈ సినిమాలో సుహాస్ తో జత కడుతుంది. ఇక గ్లింప్స్ విషయానికి వస్తే సుహాస్ ఫ్యామిలీ ఒక బిజినెస్ చేస్తుంది. ఆ బిజినెస్ ఏంటన్నది చెప్పకుండా హీరోయిన్ ని పడేస్తాడు. తీరా హీరోయిన్ కి ఆ బిజినెస్ గురించి తెలిసి హీరోని అడుగుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏంటి.. ఇలాంటి బిజినెస్ కూడా చేస్తారా అని హీరోయిన్ ఎందుకు అడిగింది. బిజినెస్ గురించి అడిగితే సుహాస్ తండ్రి అదే మన వీకే నరేష్ చెప్పను బ్రదర్ అని ఎందుకు అన్నాడు. ఈ వివరాలన్నీ తెలియాలంటే హే భగవాన్ చూడాల్సిందే.

